క్లుప్తంగా

పోషకాహారంపై అవగాహన



సీమంతం నిర్వహిస్తున్న సర్పంచ్, సీడీపీఓ

హుజూర్‌నగర్‌రూరల్: గర్భిణులు, కిషోర బాలికలు చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లక్కవరం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండెపంగు సౌజన్య, ఎంపీటీసీ రణపంగు కాశమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమాదేవి, ఉపసర్పంచ్ గొని సుజాత, కార్యదర్శి కపిల్ రాజేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

కోదాడ: కోదాడ పట్టణంతోపాటు, మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం కోదాడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతా కవితారెడ్డి, చందు నాగేశ్వరరావు, పద్మజ, షఫీ, మదార్, ఖాజా, సాధిక్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి సహకారమందిస్తా

హుజూర్‌నగర్‌రూరల్: దేవాలయంలో త్వరలో చేపట్టనున్న నూతన కట్టడాలకు సహకారం అందిస్తానని టీటీడీ బోర్డు సభ్యుడు సాముల రామిరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురంలో ఉన్న శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వరావు, ప్రధాన అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చీకూరి రాజారావు, ఆలయ ఈఓ చలపతి, ప్రధాన అర్చకులు అలహరి నర్సింహాచార్యులు, ధర్మకర్తలు ఏడుకొండలు, గోపాకృష్ణ, సైదమ్మ, నారాయణ, రామయ్య, సోమయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీనివాస రెడ్డి, అంజయ్య, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కవిత

కోదాడరూరల్: తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి కోరారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఉప తపాలా కార్యాలయంలో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తపాలా శాఖ ఉద్యోగులు వెంకటేశ్వర్లు, సందీప్, రాజేష్, రాజేష్‌రెడ్డి, రవి, కోటయ్య, మతీన్, రామిరెడ్డి, వేణు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నేరేడుచర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు కోరారు. నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జేబీ రావు, కుక్కల వెంకన్న, యాదగిరి, బక్కయ్య, రంగారావు, నాగయ్య, రామనర్సయ్య, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ఎన్నిక

మునగాల: కాంగ్రెస్ పార్టీ మునగాల మండల మహిళా కమిటీని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మాధవరం గ్రామానికి చెందిన ఎలక శ్రీలతారెడ్డి, మండల ఉపాధ్యక్షులుగా సాగర్ల సరిత, కుంభం లింగమ్మ, ప్రధాన కార్యదర్శులుగా కాలె జయమ్మ, కుందూరు సావిత్రి, సుభద్ర, కార్యదర్శులుగా కాసర్ల పద్మ, గోవిందమ్మలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



పనస విజయ్

మునగాల: మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులుగా కలకోవ గ్రామానికి చెందిన పనస విజయ్, విజయరాఘవాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బత్తిని లక్ష్మీనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానికంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు.

వరి పొలాలు ఎండుతున్నాయ్..

- సాగర్ ఆయకట్టు పరిధిలోని పొలాలకు అందని నీరు
- జాడలేని వర్షాలు
- ఎడమ కాల్వకు నీరు విడుదల చేయాలని కోరుతున్న రైతులు



చిలుకూరులో ఎండిపోతున్న వరిపొలాలు

చిలుకూరు: రైతులకు కళ్ల ముందే కరువు ఛాయలు కనబడుతున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టులో వరిపొలాలు ఎండిపోతున్నాయి. ఈ ఏడాది సీజన్‌లో వర్షాలు కొంతమేర కురిసాయి. దీంతోపాటు సెప్టెంబర్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో రైతులు వరిపొలాలను సాగు చేసుకున్నారు. బావులు, చెరువులు, బోర్ల కింద పొలాలను సైతం సాగు చేశారు. ప్రస్తుతం ఎండలు మండిపోతుండడం, బావుల్లో నీళ్లు సరిపోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాటు వేసిన సాగులో ఇప్పటికే రైతులు రోజుకు ఒక మడిని వదిలేస్తూ వస్తున్నారు. బావుల్లో నీరు పట్టుమని కనీసం నాలుగు గంటలు కూడా రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.12వేల వరకు పెట్టుబడి పెట్టారు.

15 వేల ఎకరాల్లో వరి సాగు..

చిలుకూరు మండల వ్యాప్తంగా సుమారుగా 15 వేల ఎకరాల్లో వరిపొలాలు సాగు చేశారు. ప్రతి ఏడాది ఆగస్టు మొదటి వారం నుంచి సెప్టెంబర్ చివరి వరకు కురిసే వానలకే కృష్ణా బేసిన్‌లో ప్రాజెక్టులు నిండుతాయి. ఈ ఏడాదిలో ఈ రెండు నెలలూ వర్షాలు సరిగ్గా కురవలేదు. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీళ్లు ఆశించిన స్థాయిలో లేవు. ఈ సమయానికి కల్లా ప్రాజెక్టు నిండుగా ఉంటే రైతులకు ఆశలు ఉండేవి. నేడు అలాంటి పరిస్థితి కనబడడం లేదు. సాగర్ నీళ్లు వస్తాయనే ఆశతో నాట్లు వేసిన రైతులకు ప్రస్తుత పరిస్థితులు చూస్తే నిరాశే మిగులుతుంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 5 వేల ఎకరాల్లో పొలాలు ఎండిపోనున్నాయి.

బావుల్లోని నీరు సరిపోవడం లేదు



ప్రస్తుతం వర్షాలు సక్రమంగా లేకపోవడం, కరెంట్ సక్రమంగా రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. బావుల్లోని నీరు సరిపోవడం లేదు. ఉన్న కొద్ది పాటి నీటికైనా కరెంట్ రావడం లేదు. రోజు రోజుకు ఒక మడి చొప్పున వదిలివేయాల్సి వస్తుంది. దాదాపుగా పెట్టుబడులు మొత్తం పెట్టాం. సాగర్ నీళ్లు రాకపోతే పొలాలు మొత్తం ఎండిపోతాయి. తక్షణమే అధికారులు స్పందించి ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలి.

– బెల్లంకొండ రాధాకృష్ణ, చిలుకూరు రైతు

పారదర్శక ఓటరు జాబితాకు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్: పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెరుగైన ఓటరు జాబితా, మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీల నాయకులు సలహాలు అందించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, డీటీ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ అప్పారావు, రాజకీయ పార్టీల నాయకులు తన్నీరు మల్లిఖార్జున్, రవి, వెంకటేశ్వర్లు, నరేష్, హుస్సేన్, వెంకటరెడ్డి, కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు త్వరలో సేఫ్టీ మోకులు



మాట్లాడుతున్న కేఎల్‌ఎన్ ప్రసాద్

అనంతగిరి: గీత కార్మికులకు త్వరలో సేఫ్టీ మోకులు అందించనున్నట్లు కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కేఎల్‌ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం అనంతగిరి మండల పరిధిలోని పాలారంలో అర్హులైన గీత కార్మికులకు అబ్కారీ అధికారులు టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాలవరం గ్రామంలో 75 మంది గీత కార్మికులకు టాంపింగ్ టెస్ట్‌లు నిర్వహించినట్లు తెలిపారు. అర్హులైన వారికి లైసెన్స్ ఇప్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అబ్కారీ ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది ఏఎల్‌ఎన్‌రావు, గౌడ సంఘం నాయకులు మొక్క రమేష్, ఎంపీటీసీ మట్టపల్లి సైదులు, వట్టికూటి ప్రదీప్, శంకర్ బాబు, ఉపేందర్, కృష్ణ, లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

అర్హులకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని బుధవారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఎస్పీ నాయకులు ఉరితాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మి తదితర పథకాలు అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే అందుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కేవలం ఎమ్మెల్యేల కమీషన్ల కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు జిలకర రామస్వామి, కర్రి సతీష్‌రెడ్డి, నాగార్జున, వెంకటేశ్వర్లు, గురువయ్య, సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

నేరేడుచర్ల: నేరేడుచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కీర్తి క్యాన్సర్‌తో బాధపడుతోంది. బుధవారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సహకారంతో కట్టా రవీందర్‌రెడ్డి రూ.5వేలు, దిర్శించర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు రూ.4వేలు, క్లబ్ సభ్యులు రూ.6వేలు మొత్తం రూ.15 వేలను విద్యార్థిని ఆస్పత్రి ఖర్చులకుగాను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, కర్రి సూర్యనారాయణరెడ్డి, విశ్వనాథం, లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలి

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ల కేటాయింపులో ముదిరాజ్ కులస్తులకు ప్రాతినిధ్యం కల్పించాలని ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకుడు బాషబోయిన భాస్కర్‌రావు అన్నారు. బుధవారం కోదాడలో ముదిరాజ్ కులస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో బీసీలో ఎక్కువశాతం ఉన్న తమకు ఒక్క టికెట్ కూడా కేటాయించకపోవడాన్ని ఖండించారు. కార్యక్రమంలో బోళ్ల కరుణాకర్, రిటైర్డ్ ఏఎస్పీ బుడిగ అంజయ్య, టి.రామయ్య, మూసి శ్రీనివాస్, బి.రాజు, వీరబాబు, మల్లయ్య, రమేష్, శంకర్, సత్తయ్య, పుల్లయ్య, లింగయ్య ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

→ ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డును పొందాలి

హుజూర్‌నగర్: ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు పొందాలని మండల వైద్యాధికారి సనా కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని శ్రీనగర్ కాలనీలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులపై అవగాహన కల్పించారు. హెల్త్ కార్డు కలిగిన వారు 1,650 రకాల వ్యాధులకు రూ.5 లక్షల లోపు ఆరోగ్య బీమా పొందవచ్చని తెలిపారు. ప్రశాంత్, సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్‌ఎన్ నూర్జహాన్ బేగం, రామకృష్ణ, మాధవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

→ మహాసభలు విజయవంతం చేయాలి

గరిడేపల్లి: నేరేడుచర్లలో అక్టోబరు 3న నిర్వహించనున్న అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. బుధవారం గరిడేపల్లిలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

→ పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్: పశువుల గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. శిబిరంలో ఎదకు రాని, గర్భం నిలబడని, గర్భకోశ వ్యాధులకు సంబంధించి పశువులకు గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

→ మృతుడికి నివాళి

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన చాపల మల్లిఖార్జున్(45) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సందర్శించి, నివాళులర్పించారు. అదేవిధంగా తెల్లబల్లి గ్రామానికి చెందిన దేవబత్తిని జగన్నాథం (80) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

→ ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

కోదాడరూరల్: మండల పరిధిలోని తొగర్రాయి శివారులో గల శ్రీమహాలక్ష్మీ ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్‌గా యాదా గురునాథం, వైస్ చైర్మన్‌గా బాలేబోయిన వెంకయ్య, కోశాధికారిగా యాదా ఉపేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, గాయం శ్రీనివాసరెడ్డి, పూసపాటి రామరావు, బాలెబోయిన పెద్ద వేలాద్రి, అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండపునేని ప్రభాకర్‌రావు తదితరులున్నారు.

→ ప్రధానోపాధ్యాయులకు సన్మానం

గరిడేపల్లి: గరిడేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పానుగోతు చత్రునాయక్, కీతవారిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ముప్పాళ్ల సువర్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరిని ఆయా పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు ఎలక సైదిరెడ్డి సన్మానించారు.

→ ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

గరిడేపల్లి: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గరిడేపల్లి మండలం వెలిదండ ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు కేవీ సత్యనారాయణను బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కనకయ్య, సీవీ రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, బుచ్చారావు, కళావతి, సువర్ణ రవీందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

→ అందుబాటులోకి ఇంటర్‌నెట్ సదుపాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం బుధవారం శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావూరు శివ ప్రసాద్ ఇంటర్‌నెట్ సదుపాయం కల్పించారు. నిరుద్యోగులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

30 సంవత్సరాలుగా.. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

- కోదాడ క్యాన్వాసింగ్ ఏజెంట్స్ ఆధ్వర్యంలో వేడుకలు
- అత్యధిక లడ్డూ వేలం ఇక్కడే..



వర్తకసంఘం బజార్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం

కోదాడ: 30 సంవత్సరాలుగా కోదాడ వర్తక సంఘం బజార్‌లో కోదాడ క్యాన్వాసింగ్ ఏజెంట్స్ వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. 1993 నుంచి మొదలైన ఈ విగ్రహ ఏర్పాటు కరోనా సమయంలో ఒక సంవత్సరం మినహా ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో ఉన్న 90 మంది ఏజెంట్స్ ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. అదేవిధంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని సైతం నిర్వహిస్తారు. ఇక్కడ లడ్డూ వేలం పాట ప్రత్యేకంగా జరుగుతుంది. గడిచిన నాలుగు సంవత్సరాల్లో రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు వేలం పాడారు. ఈ సంవత్సరం ఇక్కడ 300 కేజీల లడ్డూను ఏర్పాటు చేశారు.

ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



కోదాడ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు

మునగాల: ప్రస్తుత సీజన్‌లో సాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేయాలని మునగాల మండలంలోని ఆయకట్టు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ మండల నాయకులు, రైతులు కోరారు. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు బుధవారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు గ్రామాల్లో 70శాతం మంది రైతులు బోర్లు, బావుల కింద వరి సాగు చేశారని, ప్రస్తుతం వర్షాలు పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి వరిపైరు ఎండిపోతోందని తెలిపారు. పంటను కాపాడేందుకు సాగర్ ఎడమ కాలువకు వారం రోజుల పాటు నీటిని విడుదల చేసేలా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల రైతు విభాగం అధ్యక్షుడు నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, మండల నాయకులు ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఉప్పుల ఇంద్రారెడ్డి, నర్రా సత్యనారాయణరెడ్డి, లింగారెడ్డి, బొంతు మోహన్‌రావు, పిట్టల శ్రీనివాస్, కుందూరు నర్సయ్య, వేనేపల్లి బాబు, కుందూరు పుల్లారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొలాలు ఎండుతున్నా పట్టించుకోని ప్రభుత్వం



పానుగోడులో వరి పొలాలను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి: రైతులు తిరగబడక ముందే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఎండుతున్న వరి పొలాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గరిడేపల్లి మండలంలోని పానుగోడు, రామచంద్రాపురం, మర్రికుంట గ్రామాల్లో ఆయన వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. నీరు లేక పంట పొలాలు ఎండుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నీరు విడుదల కాకపోవడంతో బోర్లు, బావులు, చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. పంట పొలాలను పరిశీలించిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా కనకయ్య, సీపీఐ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, గంద్ర వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకయ్య, కోటయ్య, అబ్రహం, వెంకటేష్, వెంకటప్పయ్య, జానకమ్మ తదితరులున్నారు.

సీపీఎం నాయకుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

చిలుకూరు: సాగర్ ఆయకట్టు వరి పొలాలు ఎండిపోతున్నాయని, తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయాలని బుధవారం చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో నేషనల్ హైవేపై సీపీఎం నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వరి నాట్లు వేశారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కరెంట్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, మాజీ ఎంపీటీసీ బత్తిని వెంకటయ్య, యానాల వీరస్వామి, బుడిగెం రామారావు, మల్లయ్య లింగయ్య, కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



ఎన్‌టీఆర్ నగర్‌లో బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు

నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల కింద రూ.లక్షా 15 వేలతో ఏర్పాటు చేసిన నూతన బోరును కౌన్సిలర్ అలక సరితతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ నగర్‌లో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి దాత ఎస్‌కే హుస్సేన్ సహకారంతో బోరు వేయించామని, మున్సిపాలిటీ నుంచి ప్రత్యేకంగా మోటారు, పైపులైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది శివ, జానీ, మట్టయ్య, వెంకన్న, నాయకులు హుస్సేన్, చాంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



మఠంపల్లి: దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న రాములు

మఠంపల్లి: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఏసుమళ్ల రాములు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్‌గౌడ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద 12రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు బుధవారం వారు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవపంగు బాబు, ప్రసాద్, రాయల్, వెంకటేశ్వర్లు, కొండలు, నాగేష్, బాబుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై మాట తప్పిన బీజేపీ

హుజూర్‌నగర్: ఎస్సీ వర్గీకరణ హామీ విషయంలో బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసు గోపి ఆరోపించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా చౌరస్తాలో, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, ఆంజనేయులు, శశి, యాకోబు, నితిన్, మనోజ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

హుజూర్‌నగర్ (చింతలపాలెం): ప్రస్తుత పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ చింతలపాలెంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు రమేష్, బాలచంద్రుడు, నాగేశ్వరరావు, శ్రీను, ప్రేమ్ కుమార్, రవి, ప్రభాకర్, గోపి, సుధాకర్, మణికుమార్ పాల్గొన్నారు

కోదాడరూరల్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే బీజేపీ మాదిగల ద్రోహిగా నిలుస్తుందని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు మాదిగ అన్నారు. కోదాడలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్ష బుధవారం 12వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో యలమర్తి రాము, గంధం కోటయ్య, సత్యరాజుమాదిగ, పుల్లయ్య, గుర్వయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

నేరేడుచర్ల: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల మండల కేంద్రంలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఓరుగంటి అంజయ్య మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రసాద్, పున్నయ్య, చంద్రయ్య, విజయ్, అరుణ్, సైదులు తదితరులున్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీలు

గరిడేపల్లి: మహిళలు, విద్యార్థినుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గులు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి తెలిపారు. బుధవారం స్వచ్ఛతా హీ సేవ – 2023 అంశంపై గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు, గ్రామ పంచాయతీ వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మౌలానా, ఎంఈఓ చత్రునాయక్, పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

మఠంపల్లి మండలంలో..

మఠంపల్లి: మండలంలోని కృష్ణతండా, లాలితండా, కొత్తతండా, గుర్రంబోడుతండా తదితర గ్రామాల్లో బుధవారం స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో పిల్లలకు ఆటల పోటీలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామారావు బోడి రమేష్, మాలోతు సుజాతాసక్రు నాయక్, కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కోదాడ: ఖమ్మంలో ఈ నెల 22, 23వ తేదీల్లో జరగనున్న బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను బుధవారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీడీఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ రవి, కార్యదర్శి చామకూరి నర్సయ్య, పందిరి నాగిరెడ్డి, రాయపూడి చిన్ని, బాబూనాయక్, ఎస్‌ఎస్‌రావు, జలంధర్, గంగాధర్, రామకోటయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



హుజూర్‌నగర్: అన్నదానం ప్రారంభిస్తున్న సీఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐ హరికృష్ణ



మట్టపల్లి వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న కోదాడ డీఎస్పీ ప్రకాష్

హుజూర్‌నగర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్‌లోని 10 వార్డులో రెడ్డిపరివార్ ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి బుధవారం సీఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐ హరికృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. అదేవిధంగా 13వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కౌన్సిలర్ రాజానాయక్ పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు భక్తులు, పాల్గొన్నారు.

గణేశ్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మఠంపల్లి: మండలంలోని మట్టపల్లి వద్ద గల కృష్ణానదిలో వినాయక విగ్రహాల నిమజ్జనం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ ప్రకాష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసుల పర్యవేక్షణలో నిమజ్జనాలు నిర్వహించాలని తెలిపారు. ఆయన వెంట సీఐ రామలింగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి

చిలుకూరు: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. బుధవారం చిలుకూరు గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న మాజీ ఎంపీపీ, బీఆర్‌ఎస్ రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బజ్జూరి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, బేతవోలు గ్రామంలో జరిగే భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, సర్పంచ్ కొడారు బాబు, జిల్లా, మండల నాయకులు యడవెల్లి పుల్లారావు, గంగిరెడ్డి నాగిరెడ్డి, అలసకాని వెంకటయ్య, కొల్లు నాగయ్య, రవీందర్‌రెడ్డి, సోందువియా తదితరులు పాల్గొన్నారు.